తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
08 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

మునుగోడు నియోజకవర్గంలో..

## ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో

# బాధపడొద్దు

- కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం
- ఇప్పటికే 7 విడతల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 1116 మందికి ఆపరేషన్లు పూర్తి
- నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ
- 8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 8వ విడత ఉచిత వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దనే ఆలోచనతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది..మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 7 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4827 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1116 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. ఆదివారం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని 28 గ్రామ పంచాయతీల నుండి 50 సంవత్సరాల పైబడిన వారు పెద్ద సంఖ్యలో వచ్చి తమకండ్లను పరీక్షించుకున్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే బస్సులలో హైదరాబాద్ కు తరలించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ ,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన యాత్రలో కానిస్టేబుల్ పై దాడి..

**దాడిలో కానిస్టేబుల్ నరేష్ కి తీవ్ర గాయాలు..**

**హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..**



**కోదాడ, సెప్టెంబరు 7(జనంసాక్షి):** కోదాడ పట్టణంలో నిమజ్జన యాత్రలో కానిస్టేబుల్ పై దాడి చేశారు... పట్టణంలోని అనంతగిరి రోడ్డు లో యాత్ర కొనసాగుతున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు మధ్యమత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటుండగా వారిని నిలువరించేందుకు కానిస్టేబుల్ నరేష్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో నరేష్ పై రాడ్డుతో దాడి చేయడంతో తల పగిలింది. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు... సంఘటన స్థలానికి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి చేరుకొని పరిశీలించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## సోమవారం అశ్వాపురం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



**మణుగూరు, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ఎ మణిధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అశ్వాపురం మండల ప్రజలందరికీ విజ్ఞప్తి ప్రతి సోమవారం మిగతా2లో



మణుగూరులో వన్యప్రాణి సంరక్షణపై

# ఉన్నతాధికారుల పర్యటన

**మణుగూరు, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** మణుగూరులో వన్యప్రాణి సంరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పిసిసిఎఫ్ ) సువర్ణ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (సిసిఎఫ్) డా.బీమా నాయిక్, జిల్లా అటవీ అధికారి ఓ. కృష్ణగౌడ్, మణుగూరు ఎఫ్ డి వో మక్సూద్ సహా అధికారులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మణుగూరు వద్ద ఉన్న రథం గుట్ట అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు, పగిడేరు వేదిక వద్ద వేడి నీటి బోర్, సెకండ్ ఫారెస్ట్ బ్లాక్‌లో చేసిన ప్లాంటేషన్స్ ను అధికారులు పరిశీలించారు. తరువాత మణుగూరు సింగరేణి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు సింగరేణి ఏరియా జీఎం దుర్గం రాంచందర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వన్యప్రాణి సంరక్షణ, సింగరేణి ప్రాంతంలో జరుగు తున్న అటవీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మనబోతులపాడు లోని ఎఫ్ఎస్ఓ , ఎఫ్‌బిఓ రెసిడెన్షియల్ క్యాంపస్ ను సందర్శించి పరిశీలించి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ పి. ఉపేంద్ర , డి వై .ఆర్ ఓ లు, ఎఫ్ ఎస్ ఓ పి.నాగరాజు, ధరావత్ ప్రసాద్ ఎఫ్ బి ఓ, మణుగూరు డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జతిన్ యాదవ్ నడ్డి

వార్తా లోపలి పేజీలో

# రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలి

- నియోజకవర్గంలో రూ.125 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు..
- అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల వివరాలను వెల్లడించిన ఎమ్మెల్యే పాయం
- గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..



**మణుగూరు, సెప్టెంబర్ 07 జనంసాక్షి):** రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ప్రజా పాలన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన రూ. 125 కోట్ల నిధుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గం లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రహదారులు, డ్రైనేజీ ,అంగన్వాడి నూతన భవనాలు వంతెనలు, కాలువల నిర్మాణం, పూడికతీత, మరమ్మత్తులు, పాఠశాల ప్రహరీ గోడలు,కాజువే, శౌచలయాల నిర్మాణం, వాటర్ ఫాల్స్ చెరువులను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి, బీటీ, సిసి రోడ్ల నిర్మాణం,సెంట్రల్ లైటింగ్, తదితర విభాగాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. పినపాక నియోజకవర్గం లోని ఏడు మండలాలైన మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపహాడ్, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల మండలాలలోని అభివృద్ధి పనుల కోసం సి ఆర్ ఆర్ నిధుల నుంచి రహదారులకు రూ.15 కోట్లు, ఎం ఆర్ ఆర్ నిధులనుంచి. సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.14 కోట్ల 61 లక్షల 60 వేలు, ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.9 .17 లక్షలు,అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి రూ.1.68 లక్షలు, ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి రూ.2. 88 లక్షలతో మండలాల్లోని అభివృద్ధి పనులు, ఈజీఎస్ నిధుల నుంచి రూ.11.50 లక్షలతో, సీసీ రోడ్ల నిర్మాణం,

## స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** విద్యార్థుల వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు, సాంకేతిక సహాయం అందించేందుకు మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్తో డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఘంటా చక్రపాణి, ఇన్స్టిట్యూట్ చైర్మన్ కిషోర్ రెడ్డి సమక్షంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. యల్. విజయకృష్ణా రెడ్డి, డైరెక్టర్ హరి కృష్ణ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ అవగాహనా ఒప్పందం ప్రకారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ( డి. డి.యు – జీకేవై) ద్వారా వృత్తి విద్యా కోర్సులను విద్యార్థులకు అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి తెలిపారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి కూడా పొందగలరని ఆయన పేర్కొన్నారు. కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తమ సంస్థ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కలిసి ఉపాధి కోర్సులను తెలంగాణ వ్యాప్తంగా విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి, స్కిల్ డెవలప్మెంట్ అండ్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొ. పల్లవి కాబ్డే, ఈ.ఎం.ఆర్.ఆర్.సి డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్లు పాల్గొన్నారు.



## సోమవారం అశ్వాపురం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

అశ్వాపురం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 గం,,ల నుంచి మధ్యాహ్నం 1.00 గం,,ల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు. సోమవారం ఏదైనా సెలవు దినం ఉన్నచో తదుపరి పని దినమున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ బడును. ఈ కార్య క్రమమునకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో మీ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు స్వీకరించబడును. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ని ఆహ్వానించకపోవడం అవమానకరం సిపిఐ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం కస్తూరిబా పాఠశాల అదనపు గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను ఆహ్వానించకపోవడాన్ని సిపిఐ నాయకులు ఖండించారు. ఇది అవమానకరమని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆరోపించారు. ఈ కార్యక్రమానికి నిరసనగా సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన శిలాఫలకం వద్ద నిరసన చేపట్టారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, వారు డిమాండ్ చేశారు.



## ప్రధానోపాధ్యాయులు మోహన్ రావుకు ఘన సన్మానం

### రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నేషనల్ బిల్డర్ అవార్డు ప్రధానం

**టేకులపల్లి, ఆగస్టు 7(జనంసాక్షి):** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎం మోహన్ రావును రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నేషనల్ బిల్డర్ అవార్డును ప్రధానం చేస్తూ, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థల యందు పనిచేస్తూ ఎల్లపుడూ విద్యార్థుల ప్రగతి కోసం పాటు పడుతూ అంకితభావంతో పని చేయుచున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు.అందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి యందు పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు, ప్రస్తుత ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్ రావు యొక్క ప్రతిభని,వారు విద్యార్థులను వివిధ రంగాల పోటీ పరీక్షల్లో పాల్గొనేటట్లు ప్రోత్సహిస్తూ వారిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దినందుకుగాను రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వారు నేషన్ బిల్డర్ అవార్డు ఇస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ జె.రవికుమార్, సెక్రెటరీ ఎస్.చలపతి రావు,ముఖ్య అతిథి ఎస్.వి రామ్ ప్రసాద్ డి .జి 3150, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ .నాగరాజశేఖర్ పాల్గొని వారిని అభినందించారు.

## నేడు జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయండి



**టేకులపల్లి, ఆగస్టు 7(జనంసాక్షి):** నేడు( సోమవారం) భారీ ఎత్తున జరపతలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని, అందుకు పెద్ద ఎత్తున లంబాడీలంతా కదిలి రావాలని లంబాడి గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరంలో లంబాడీల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. సభ ముఖ్య ఉద్దేశం లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తీసివేయాలని సుప్రీం కోర్టులో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు ఫిర్యాదు చేయడం జరిగిందని, అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా నేడు (08-09-2025) న ఉదయం 10గంటలకు టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ మందిరము నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, లంబాడి జాతి బిడ్డలు తండాల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తండా బిడ్డలు అందరూ పాల్గొన్నారు.ప్రేమ చంద్ నాయక్,భూక్య లాలు నాయక్,మూడ్ హుస్సేన్ నాయక్,గుగులోత్ కిష్టు,భూక్య లక్ష్మణ్,ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,భూక్య దళ్ సింగ్ నాయక్, బాణోత్ రామ నాయక్,భూక్య పాపా నాయక్,భూక్య సైదులు నాయక్,భూక్య రవి రాథోడ్, బోడ పూణ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ ప్రోత్సాహం



**కోదాడ, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ ను వెలుగులోకి తెచ్చేందుకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కృషి చేస్తుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావులు అన్నారు. ఆదివారం కోదాడ లో సూర్యా పేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం లో మాట్లాడారు. కబడ్డీ క్రీడ లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం యువ ప్రో కబడ్డీ లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులకు సన్మానించారు. ఈ కార్య క్రమంలోఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్తయ్య, క్రిస్టోఫర్ బాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, వేనేపల్లి శ్రీనివాస్,, పందిరి నాగిరెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామకోటి, మంగయ్య, వెంకట్ రెడ్డి, కోటయ్య, తిరుపయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలి

సారపాక గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల కోసం రూ.6. 22 .60 వేల తో కల్వర్టులు, సిసి రోడ్లు నిర్మాణం, డి ఎం ఎఫ్ నిధులనుంచి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం రూ .4 కోట్ల 89 లక్షలు, ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ. 24. 50 లక్షలు, సారపాక లోని ఎస్సీ సబ్ ప్లాన్ పనుల కోసం రూ.%××% 21.80 వేలు,కూనవరం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు రూ.86 లక్షలు, ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుంచి విద్యుత్తు ,రహదారులు, మరమ్మత్తుల కోసం రూ 30.19 లక్షలు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ. 23 లక్షల 80 వేలు,గ్రామపంచాయతీలో మరమ్మత్తులు కోసం రూ.2 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్ ,తరుణ్ రెడ్డి ,పాతూరి వెంకన్న, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం..

### ○ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపండి ○ ఎంపీడీవో

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 07 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల మండల పరిషత్ కార్యాలయంలో నేడు గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శుల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. ఉదయం 11 గంటలకి సమావేశం ఉంటుందన్నారు. మండలంలో 17 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి కి సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఓటర్ లిస్టును కేంద్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డుపై ఉంచామన్నారు. ముసాయిదా జాబితా లిస్ట్ పై అభ్యంతరాలు ఉన్నవారు 8వ తారీకు సాయంత్రం 4 గంటల లోపు లిఖితపూర్వకంగా తెలుపవచ్చని కోరారు. రాజకీయ పార్టీల నాయకులే కాకుండా మండలంలో ఉన్న ఏ ఓటర్ అయినా ఇచ్చిన అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో ఏర్పాటు చేయబడ్డ సమావేశాన్ని నాయకులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.





# ప్రజలు గర్వించదగ్గ నాయకులు

## రావి నారాయణరెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాటయోధులు రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్ లో సీపీఐ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ధూళిపాల ధనుంజయ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మహాత్మాగాంధీ చేస్తున్న ఉద్యమానికి ప్రభావితుడైన రావి నారాయణరెడ్డి కాకినాడలో జరిగిన సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర మహాసభకు రెండుసార్లు అధ్యక్షునిగా ఎన్నికయ్యారని అన్నారు. దొరలను, భూస్వాములను ఎదిరించాలంటే సాయుధ పోరాటమే పరిష్కార మని మగ్దూం, బద్దం ఎల్లారెడ్డితో కలిసి సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారని అన్నారు.వేలాది గ్రామాలను విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘనత ఆయనకు ఉందన్నారు.దేశంలో తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సంపాదించి పార్లమెంటులోకి తొలి అడుగు వేసిన ఘనత రావి నారాయణరెడ్డికే దక్కిందని కొనియాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికై అనేక కమిటీలకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి, ప్రజానుకూల విధానాలను రూపకల్పన చేశా రన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లవుల యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్, అనంతల మల్లేశ్వరి, డి.మల్లేశ్వరి, ఎస్ కె లతీఫ్, బూర వెంకటేశ్వర్లు, కోటమ్మ, శ్రీనివాస్, రెమిడాల రాజు, ప్రభాకర్, లక్ష్మి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# గణేష్ నిమజ్జన శోభా యాత్ర

**భువనగిరి , సెప్టెంబర్ 07(జనం సాక్షి)**
భువనగిరి మండలం లోని వడపర్తి గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుణ్ణి భక్తి శ్రద్ధలతో నవరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జన శోభాయాత్రలో పాండాల రాజ్ కుమార్ గౌడ్ , తోటకూరి సురేష్ యాదవ్ , పాండాల ప్రకాష్ గౌడ్ , పాండాల ప్రవీణ్ గౌడ్ , మెడమైన మనోజ్ యాదవ్ , మెడమైన వెంకటేష్ యాదవ్ , షేక్ షానూర్ , మంత్రి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





# రక్తదానం ప్రాణదానంతో సమానం..

## యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదానం

**కోదాడ, సెప్టెంబర్ 7( జనంసాక్షి):**
కోదాడ యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మిలాద్ ఉద్ నబీ ఆదివారం కోదాడ పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 100 మంది పాల్గొనగా ఖమ్మంలోని నోవా కేర్ బ్లడ్ బ్యాంకు కు అందించారు.తల్లి జన్మనిస్తుందని రక్తదాత పునర్జన్మను ఇస్తాడన్నారు. మానవ రక్తాన్ని మించిన ప్రత్యానమయం లేదని రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని రక్తదాతలే ప్రాణదాతలు అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం యూత్ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టీయుడబ్ల్యూజె ఐజెయు

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జర్నలిస్టులకు టీయుడబ్ల్యూజె ఐజెయు అండగా ఉంటుందని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.త్వరలోనే నూతన అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.అనంతరం ఈ నెల 3న మరణించిన సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బంటు కృష్ణ, జిల్లా యూనియన్ ప్రతినిధులు, దుబ్బాక మల్లారెడ్డి,రెబ్బ విజయ్, బత్తుల మల్లికార్జునరావు, రషీద్, ధనియాకుల వెంకటేశ్వర్లు, భూపతి రాములు గౌడ్, గన్నోజు జనార్ధన చారి, కొండ్ల కృష్ణయ్య, శ్యామ్ కుమార్, సతీష్, నాగరాజు, పాష, జనార్ధన్, వెంకన్న, తండు వెంకన్న, రాజు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణిని తనిఖీ చేసిన తహసీల్దార్

**కారేపల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**
కారేపల్లి సోసైటీలో రైతులకు కూపన్లపై యూరియా పంపిణిని ఆదివారం సింగరేణి తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎస్సై బైరు గోపీ లు తనిఖీ చేశారు. సోసైటీ గోడౌన్‌లో ఎరువులను, స్టాక్ రికార్డులను వారు పరిశీలించారు. కూపన్ల వారిగా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణి చేయాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావుకు సూచించారు. యూరియా కొరత ఉందని రైతులు అపోహ పడవద్దన్నారు. ప్రతి రోజు సోసైటీ ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని వారు తెలిపారు. యూరియా పంపిణిలో రైతులు సోసైటీ సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట సోసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# నేడు స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**కారేపల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సోమవారం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతి నిధిలతో సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో పీ.శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి మండలం లోని (16) ఎంపీటీసీ స్థానాల కు సంబంధించి అన్ని గ్రామపంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. దీనిపై రాజయకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించటం జరుగుందన్నారు. తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా 10వ తేదిన ప్రకటించుట జరుగుతుందని తెలిపారు.

# కారేపల్లిలో లంబాడీల రాస్తారోకో

## బంజరాలపై రాజకీయ కుట్ర తిప్పికొడదాం

**కారేపల్లి, సెప్టెంబర్07(జనంసాక్షి) :**
కారేపల్లిలో లంబాడీలు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. లంబాడీల జేఏసీ ఆధ్యర్యంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా లంబాడీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే రాజకీయ కుట్రను తిప్పికొడదామన్నారు. గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోని లంబాడీలపైజరుగుతున్న విషప్రచారాన్ని అపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల స్థితిగతులపై స్పష్టమైన నివేదకను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బానోత్ బన్సీలాల్, వాంకుడో కోటేశ్వరరావు, భూక్య సురేష్, బానోత్ రాములు నాయక్, మాలోత్ దేవ్ సింగ్ నాయక్, భానోత్ శంకర్ నాయక్, భూక్య రామకోటి రాథోడ్, గుగులోత్ దంజిలాల్, భూక్య సుజాత, గుగులోతు మాన్‌సింగ్, మాలోత్ బాలు, బానోత్ మోహన్, అజ్మీర నాగేశ్వరరావు, గుగులోత్ మంగ్యా, అజ్మీర బిచ్చానాయక్, జర్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య యూత్ అసోసియేషన్ నిమజ్జన శోభా యాత్రను ప్రారంభించిన మజీద్ బాబా



భువనగిరి పట్టణం 26వ వార్డు లోని బహార్ పేట్ లో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణణాథుని యొక్క నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాన్ని క్రిస్టల్ టౌన్షిప్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20, 25 సంవత్సరాలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నటువంటి గణేశుని యొక్క ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక వినూత్న రీతిలో నవరాత్రులు పూజలు జరుపుకొని అసోసియేషన్ సభ్యులు ఉపవాస దీక్షలతో నియమ నిబంధనలతో గణనాథుని నవరాత్రులు జరుపుకుంటారని ఈరోజు నవరాత్రులు ముగిసిన అనంతరం నిమజ్జన శోభాయాత్ర ప్రారంభిస్తూ ఈ యొక్క శోభాయాత్రలో ప్రతి సంవత్సరం భక్తులను అలరించే విధంగా ఏదో ఒక వినూత్న రీతిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని మద్యం సేవించకుండా మహిళా మణులతో పాటు పిల్లలు యువకులు, స్వచ్ఛందంగా వారు భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ అందరినీ అలరించే విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మంచి ఉద్దేశం అని రాబోవు కాలంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని సూర్య సభ్యులు ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మహిళలు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవం ఎలాంటిదైనా అన్ని వర్గాల ప్రజలు సోదరాభావంతో జరుపుకున్నారని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్న స్ఫూర్తి భవిష్యత్తులో కూడా చూపాలని కోరారు. ఉత్సవం ఏదైనా ప్రజలంతా సంతోషంగా నిర్వహించుకోవాలని, జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత రక్షణ ఎల్లప్పుడు కల్పించడం జరుగుతుందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి, జిల్లా పోలీస్ లకు సహకరించిన ప్రజలకు, ఉత్సవ కమిటీలకు, భక్తులకు, ముఖ్యంగా సమయ స్ఫూర్తి చూపిన యువతకు అభినందనలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులను, బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

# విద్యార్థులు బాల్యం నుంచే ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి

### ఉపాధ్యాయుడు,రచయిత పాల్వంచ హరికషన్,ప్రజానాట్యమండలి జిల్లా కళాకారుడు కందుల హనుమంతు





రామన్నపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) విద్యార్థులు బాల్యం నుంచే ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని ఉపాధ్యాయుడు, రచయిత పాల్వంచ హరి కిషన్ ప్రజానాట్యమండలి జిల్లా కళాకారుడు కందుల హనుమంతు అన్నారు. రామన్నపేట బాలల కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన హరివిల్లు ఆటల పోటీలు కార్యక్రమం ఆదివారం సామాజిక కార్యకర్త మునికుంట్ల లెనిన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని, నేడు ఉన్నత స్థితికి ఎదగాలంటే ముఖ్యమైన ఆధారం చదువు అని, చదువుతోపాటు ఆటపాటలు మరింతగా తోడ్పడతాయని సృజనాత్మకతను వెలికి తీస్తాయని వారు అన్నారు. పిల్లలు స్కూల్లో నుండి వచ్చి సెల్ ఫోన్లలో గేములు ఆడుతూ మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని, సెల్ ఫోన్ లో ఆడే ఆటలకు దూరంగా ఉంచుటకు ఇలాంటి కార్యక్రమాలు బాలల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇందులో పాల్గొన్న చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు గొరిగే సోములు, గాదె నరేందర్, అప్పం సంతోష్, విద్యార్థి సంఘం నాయకులు పుట్టల ఉదయ్, మహిళా నాయకురాలు మునికుంట్ల రాణి, బాలల కమిటీ సభ్యులు మునుకుంట్ల జోష్నిక, అప్పం తనుశ్రీ, మామిడి కీర్తన్, పల్లె ధీరజ్, ఊట్కూరి విహాన్ వర్మ, సమంత, పర్ష ఆరాధ్య, మణికుంట్ల హిమజై, అరుణేష్, పెండెం అనన్య, హర్షిని, రిత్విక, మృదుల, విశ్వ చైతన్య తదితరులు చిన్నారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్పల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున గుర్రం బావి సిపిఎం శాఖ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికే నిర్మాణమైన ఇళ్లను అర్హులైన వారికి ఎంపిక చేసి వెంటనే పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పింఛన్లను ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, నేటికీ కొత్త పింఛన్లు ఇవ్వకపోవడం నిరాశ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సమ మల్లారెడ్డి, యనల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేరీమాత జన్మదిన వేడుక

### విచారణ గురువు ఫాదర్ సాగర్ రాజు

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మేరీ మాత జననం సమస్త మానవాళి కృప,స్వచ్ఛత,ఆశకు చిహ్నంగా నడుస్తుందని, క్రీస్తుని ప్రపంచంలోకి తీసుకురావడానికి ఆమె జీవితం త్యాగానికి విశ్వాసానికి ప్రత్యేకగా నిలుస్తుందని, విచారణ గురువులు ఫాదర్ వేముల సాగర్ రాజు తెలిపారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో మేరీ మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం దివ్య పూజా బలి సమర్పణ గావించి,దివ్య సత్ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ అనిత, సుందరి, పుష్ప, బాల సుందరమ్మ, అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# మద్ది పాపిరెడ్డికి నివాళులర్పించిన ప్రముఖులు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల సీనియర్ జర్నలిస్ట్ మద్ది శ్రీనివాస్ రెడ్డి తండ్రి మద్ది పాపిరెడ్డి ఇటీవల వయస్సు రీత్యా అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నాంపల్లి మండల పరిధిలోని చిన్న మహమ్మదాపురం గ్రామంలోని వారి స్వగృహంలో స్వర్గీయ మద్ది పాపిరెడ్డి దశదినకర్మ కార్యక్రమం జరిగింది. వారి దశదినకర్మ కార్యక్రమంలో రైబాసా మాజీ మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్ తోపాటు పలువురు ప్రముఖులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి స్వర్గీయ మద్ది పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారివెంట మాజీ సర్పంచులు అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, మద్ది వెంకట్ రెడ్డి పద్మ, మద్ది శ్రీనివాస్ రెడ్డి రజిత, తేలుకుంట్ల వెంకట్ రెడ్డి, నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, వెల్దండ నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి అచ్చిరెడ్డి, గట్టుపల్లి శేఖర్ రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, ఖాజా మొహినుద్దీన్, సిలివేరు శ్రీధర్, నీలా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక

**మాడ్గులపల్లిసెప్టెంబర్ 7(జనంసాక్షి)** ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలకమిటీ ఎన్నికను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. తరి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల నూతన కమిటీ అధ్యక్షుడు జిల్లా నగేష్ మహారాజ్ , ఉపాధ్యక్షులు రవి, బాలరాజు,ప్రధాన కార్యదర్శి క్రాంతి,మట్టయ్య,కార్యదర్శి సందీప్, కోశాధికారి చందు, కార్యవర్గ సభ్యులు ప్రేమ్ సాగర్,మహేందర్,పరుశు రాం,కిరణ్,సుమంత్,కార్తీక్ లనుఎన్నుకోవడంజరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ అధ్యక్షుడు జిల్లా నగేష్ మహారాజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి మండలంలో ధర్మ సమాజ పార్టీని బలోపేతం చేసేందుకు తన అనంత కృషి చేస్తానన్నారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో ధర్మ సమాజ పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు గా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు సహకరించిన మండల నాయకులు అదరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# నాగవెల్లి ప్రభాకర్ సేవలు అభినందనీయం

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** 42 ఏళ్ల సుదీర్ఘ ఉపాధ్యాయ ఉద్యోగ ప్రస్థానంతో నాగవెల్లి ప్రభాకర్ వేలాది మంది విద్యార్థులలో జ్ఞాన జ్యోతులు వెలిగించడమే కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక, ధార్మిక ధర్మ పరిరక్షణ సేవలు అందించే దిశగా విశేష కృషి చేశారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి అన్నారు.ఆదివారం త్రివేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉపాధ్యాయులు నాగవెల్లి ప్రభాకర్ ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. టీపీయుఎస్ జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి సభాధ్యక్షులుగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కె.హనుమంతరావు, గార్లపాటి వెంకటయ్య, తెలకలపల్లి పెంటయ్య, రామడుగు రాంబాబు, పెద్దిరెడ్డి గణేష్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, ఎన్ సిహెచ్ వేణుగోపాలచార్యులు, మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొల్లు మధుసూదన్ రావు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామ రమేష్, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్ , నాగవెల్లి బ్రహ్మయ్య తదితరులు మాట్లాడుతూ సన్మానితులు నాగవెల్లి ప్రభాకర్ విద్యార్థులకు సమగ్ర మనవికాసానికై అహర్నిశలు పాటుపడి వారి జీవితానికి బంగారు బాటను వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని అభినందించారు.

# కల్లుగీత కార్మికుల మహాసభ ప్రతుల ఆవిష్కరణ



**రామన్నపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** ఈనెల 14న బోగారం గ్రామంలోని వికాస్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ కరపత్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావాండ్లపల్లి బాలరాజు జిల్లా నాయకులు కూనూరు మల్లేశం మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీ లిక్కర్, శీతల పానీయాల ఉత్పత్తుల దాటికి కల్లు అమ్మకాలు పడిపోయాయి ఫలితంగా వృత్తిలో ఉపాధి దొరకక బ్రతుకుతెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు గీత కార్మికులు వలస బాట పడుతున్నారు. మరో వృత్తిలో ప్రమాదాలు జరిగి వేలాదిమంది వికలాంగులు అవుతున్నారు. అనేక మంది చనిపోతున్నారు. క్రమంగా వృత్తి చేసే కార్మికులు తగ్గుతున్నారని కావున చెట్ల పెంపకానికి ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, వృత్తిని ఆధునికరించాలని, నిరుద్యోగులకు షరతులు లేకుండా ఉపాధి కల్పించాలని, పై సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పెండింగ్ ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కోసం రామన్నపేట మండలంలో ఉన్న గీత కార్మికులు రాజకీయాలకు అతీతంగా సమీకరించేందుకు కృషి చేయాలని కోరారు. ఇట్టి మహాసభకు రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు బోలగోని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య , గాజుల ఆంజనేయులు హాజరవుతారన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని, కావున ఇట్టి మహాసభలను మండలంలోని గీత కార్మికులందరూ భాగస్వాములై ఆర్థిక సహకారంతో జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కోశాధికారి మునికుంట్ల లెనిన్, అంతటి దశరథ, చెరుకు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి లో ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లెక్సీ కీ పాలాభిషేకం




వేములపల్లిసెప్టెంబర్ 7 (జనంసాక్షి): దీపావళి కానుకగా దేశంలోని సామాన్య ప్రజలకు లబ్దిజరిగే విధంగా జీఎస్టి స్లాబ్ రేట్లు తగ్గిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పెదమాం భరత్ మాట్లాడుతూ ఎర్రకోటసాక్షిగా దేశ ప్రజలకు దీపావళికానుకగా దేశ ప్రజలందరికీ లబ్ధి చేకూరే విధంగా జీఎస్టీ స్లాబ్ రేట్లు ను తగ్గిస్తామని ప్రకటించిన కొద్ది రోజుల్లోనే అమల్లోకి వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ మండలిలో నిర్ణయాలు తీసుకోవడంచరిత్రత్మకమన్నారు .జీఎస్టి తగ్గింపుతో దేశం లోని రైతులకు, యువకులకు విద్యార్థులకు మహిళలకు పేద,మధ్యతరగతిప్రజలందరికీ అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు .నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దేశ ఆర్థిక వ్యవస్థ ను 11వ స్థానం నుండి 4వ స్థానం కి తీసుకువచ్చి ప్రపంచంలోనే పెద్దఆర్థికవ్యవస్థగాతీర్చిదిద్దారన్నారు దేశఅభివృద్ధి పైభారతీయ జనతా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి కి నిబద్ధతనుఇది నిదర్శనం అని ఆయన అన్నారు. ఏడాది క్రితం 5 లక్షల నుండి 12 లక్షల వరకు పన్ను తగ్గించడం వంటి నిర్ణయం దేశంలోనే పేద మధ్యతరగతి వర్గాలు అభివృద్ధికి దోహదం పడిందన్నారుఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాంరెడ్డి , జవ్వాజీ సత్యనారాయణ యాదవ్ ,మహిళా మోర్చా జిల్లా నాయకులు పందిరి భాగ్యమ్మ ,యాదమ్మ, మండల నాయకులు చక్కని ఉపేందర్,మాతంగిప్రభాకర్,యువనాయకులు ఇరుగుదిండ్ల నరేష్,కుంచం వంశీ, మహేష్, బంటు మణి,సతీష్,నాగరాజు, వెంకటేష్,కార్తీక్, గోపి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి తోటి స్నేహితుల చేయూత

**మునుగోడు సెప్టెంబర్ 07(జనం సాక్షి):** మునుగోడు నియోజకవర్గ పరిధి చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన గడ్డం మహేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారనే వార్త తోటి స్నేహితుల మనసును కలచివేసింది.పదవ తరగతి మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2002బి2003) విద్యా సంవత్సరంలో తోటి స్నేహితులతోకలిసి విద్యను అభ్యసించారు. స్నేహితులంతా కలిసి 45000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# చామలేడు మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పగడాల దేవేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**గుర్రంపోడు సెప్టెంబర్ 07 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండలం చామలేడు మత్స్యకారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా చామలేడు గ్రామానికి చెందిన పగడాల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం చామలేడు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యుల సమక్షంలో పగడాల దేవేందర్ ను చామలేడు మత్స్యకార సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ట లింగయ్య (మేస్త్రి) ప్రధాన కార్యదర్శిగా కట్ట రామకృష్ణ, డైరెక్టర్లుగా చాడ యాదయ్య,చాడ శంకర్,కట్ట చందు,సంగెం గణేష్,పొగాకు శ్రీనివాస్, పర్సనబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చామలేడు గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన చామలేడు మత్స్యకారుల సంఘం నాయకులకు, పగడాల దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి, వెలుగు యాదయ్య,కట్ట శ్రీశైలం,చాడ మల్లేశం, సంగెం సత్యనారాయణ,పొగాకు నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రవేట్ టీచర్లకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.సూర్యాపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయుల జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవ బహుమతులు ఇవ్వాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.డీసీడీఓ పూలన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 92 మంది ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ హాస్పిటల్ డాక్టర్ సుధీర్ కుమార్,సంఘ నాయకులు సోమరాజు,జానయ్య, వీరయ్య, నాగమణి, రమేష్, కిరణ్, శేఖర్, వెంకన్న, రాజశేఖర్, కృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




జనంసాక్షి




# త్రివేణి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

**ఖమ్మం, (జనం సాక్షి):**
త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను మరియు ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, నానమ్మలకు.. పిల్లలకు ఉండే బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు, మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది.వారు అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు. వారితో కబుర్లు చెబుతారు. వారు చెప్పేది మొత్తం వింటారు. వారికి చిన్న గాయమైనా వారికే తగిలినంత బాధ పడిపోతుంటారు. పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని, చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జతిన్ యాదవ్ నడ్డి



**హాలియా జనంసాక్షి**
ఆగస్టు 5 నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరులో నిర్వహించిన తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి అండర్ 19 సిబిఎస్సి క్లస్టర్ పోటీల్లో నడ్డి జతిన్ యాదవ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు.ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఈనెల సెప్టెంబర్ 9 నుంచి 13 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యడు. సుమారు 50 దేశాలు ఈ పోటీల్లో పాల్గొంటాయి.2024 లోను జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వరుసగా రెండు పర్యాయాలు జాతీయస్థాయిలో అథ్లెటిక్ పోటీలకు ఎంపికవడం జరిగింది. మారుమూల గ్రామానికి చెందిన నడ్డి జతిన్ యాదవ్ జాతీయ జాతీయస్థాయిలో అథ్లెటిక్ రంగంలో ఎంపిక అవడంపై తల్లిదండ్రులు నడ్డి బాలరాజు యాదవ్ - అంజలి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి





**కల్లూరు సెప్టెంబర్ 07(జనంసాక్షి)**
ఉద్యోగం చేస్తున్నప్పుడు ఉద్యోగులు భవిష్యత్తు నిధి కోసం దాచుకున్న డబ్బులు ప్రభుత్వపరంగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కల్లూరు మండల శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక విజ్ఞాన్ విద్యాలయంలో వేల్పుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంవత్సరం క్రితం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయలు నేటికీ చెల్లించలేదని రిటైర్డ్ బెనిఫిట్స్ అందక ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వం నెలకు 7000 కోట్ల రూపాయలు కింద చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ ఎటువంటి బకాయిలు చెల్లించలేదని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన డిఎ బకాయలు మొత్తం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సుమారు 35 సంవత్సరాలు పాటు సేవలు అందించి చివరి దశలో డబ్బులు చేతిలో లేక ఆరోగ్యాలు కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారి స్థితిగతులు గుర్తించి వెంటనే బకాయిలు చెల్లించాలని, నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి చెంచు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమట్ల సుబ్బయ్య కేశవరెడ్డి, పెనుబల్లి మండల అధ్యక్షుడు టీవీ రామారావు, వేల్పుల కృష్ణయ్య లు ప్రసంగించారు.

**నూతన కమిటీ ఎన్నిక**

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల మండల కమిటీ ఎన్నిక ఆదివారం ఎన్నికల అధికారి కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు .మండల అధ్యక్షులుగా వేల్పుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా కడియాల ఫ్రాన్సిస్, కార్యదర్శిగా సముద్రాల పుల్లారావు, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్ దాస్, అసోసియేట్ అధ్యక్షులుగా జీనుగుమోషన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కట్ట కోటయ్య, కార్యవర్గ సభ్యులుగా 11 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను

# జయప్రదం చేయాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 11 నుంచి 17 వరకు జరుగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన పార్టీ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎలాంటి స్వార్థానికి తావివ్వకుండా, ప్రజా సంక్షేమం కోసమే తమ జీవితాలను అంకితం చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల జీవిత చరిత్రను నేటి తరానికి అందించాలని, అందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు.బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ స్లాబులు తగ్గించారని అన్నారు.ఒకే దేశం ఒకే ప్రజా ఒకే పన్ను అని చెప్పే ఎన్డీఏ ప్రభుత్వ అధినేతలు జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారం మోపి అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధరలు పెంచారని అన్నారు.జిల్లావ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూళ్లలో పని చేసే సిబ్బందికి జీతాలు రాక ఆరు నెలలు అయిందని, తక్షణమే వారి జీతాలను విడుదల చేయాలని అన్నారు.కార్పొరేషన్ ఏర్పాటు చేసి నెలనెలా జీతాలు ఇవ్వాలని కోరారు.మోడల్ స్కూల్ సిబ్బందికి సీపీఐ అండగా ఉంటుందని, అవసరమైతే వారి కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అధ్యక్షత వహించగా, సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు,కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు, యల్లంల యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, బూర వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు, ఎస్ కె లతీఫ్, దేవరం మల్లీశ్వరి, ఎస్ కె.సాయబల్లి, రెమిడాల రాజు, పిల్లుట్ల కనకయ్య, ఉప్పతల కోటమ్మ, జడ శ్రీనివాస్, చేపూరి కొండలు, యల్లావుల రమేష్, అనంతుల మల్లీశ్వరి, కాంపల్లి వెంకటయ్య, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కడియాల అప్పయ్య, కందుల వెంకటేశ్వర్లు, యల్లబోయిన సింహాద్రి, లక్ష్మి,భరత్, అమరారపు రామయ్య, ముళ్ళ జానయ్య, పున్నయ్య, గొంగడి భద్రారెడ్డి పాల్గొన్నారు.




# కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**కోదాడ, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):**
కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓరుగంటి నరేష్ గౌడ్ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచరడాన్ని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండవ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేష్ ని పరామర్శించి దాడి ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఇట్టి చర్య హేయమైనదని బాధితునకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.





# సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

**కోదాడ, సెప్టెంబర్ 7( జనం సాక్షి):**
అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదేశ్వరరావు తీరును తీవ్రంగా ఖండించారు. రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల,జిల్లా, రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమావాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు. అనధికారిక సమావేశాలపై కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన ప్రతిచోట ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ,వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా, వనపర్తి నాగేశ్వరరావు, వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు, వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు..